# కండ్లముందే సంక్షేమం.. అభివృద్ధి
# ఖాళీఅవుతున్న కాంగ్రెస్, బీజేపీ

నగర వ్యాప్తంగా బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

## ఉప్పల్‌లో కారెక్కిన కాంగ్రెస్ నేతలు

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పల్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చిత్రంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి

రామంతాపూర్, అక్టోబర్ 20 : ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నది. శుక్రవారం ఉప్పల్ పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముశ్యం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కల్పనారెడ్డి, నాయకులు ఓంకార్‌సింగ్, వి.రాధాకృష్ణ, ఉదయ్, ఎ.వెంకట్‌రెడ్డి, ముజఫర్, భాను, ప్రసన్నగౌడ్, మహేశ్, అనిల్‌రెడ్డి, కె.శివకుమార్, టి.హన్మంతారావు, సురేశ్, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, రాముయాదవ్‌తోపాటు 30మంది కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధరల భారం మోపిన బీజేపీకి బుద్ధిచెప్పాలి

మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట, అక్టోబర్ 20 : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ మహానగర్‌కు చెందిన బీజేపీ నాయకులు 31వ డివిజన్ కార్పొరేటర్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుల, మతాల మధ్యన చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటూ.. ప్రజలపై మోయలేని ధరల భారం మోపిన బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 20 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ దండుఇస్తారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌లోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, కుమ్మరి కృష్ణ, నర్సింహ ముదిరాజ్, చాకలి దేవేందర్, అక్షయ్ ముదిరాజ్, కుమ్మరి నర్సింహ, గోపాల్, రవిచారి, సిద్దు ముదిరాజ్, హరిచందర్ ముదిరాజ్, ఎండీ ఖలీల్, ఆశోక్, యాదయ్య, అచ్చిత్‌కుమార్, నవీన్, కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వీ రాజు, మండలపార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సతీష్, నీరటి రాజు ముదిరాజ్, ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

## సుపరిపాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- నిజాంపేట, ప్రగతినగర్, జగద్గిరిగుట్ట ప్రాంతాలనుంచి వందలాదిమంది బీఆర్ఎస్‌లో చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్/కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో యువతరం విసుగెత్తిందని, బంగారు తెలంగాణ దిశగా సుపరిపాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి ఆకర్శితులై యువతరం, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఉపాధ్యక్షులు, వేంకటేశ్వరస్వామి అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో టూ వీలర్ మెకానిక్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రగతినగర్ నాయీబ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు రమేశ్ ఆయా సంఘాల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. ఎన్ఎంసీ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ సలీం ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి మైనార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. జగద్గిరిగుట్ట డివిజన్ వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ వేణుయాదవ్ ఆధ్వర్యంలో మగ్దూంనగర్ నివాసి గణేశ్ మిత్ర బృందం, సోమయ్యనగర్ విజ్ఞాన వినాయక యూత్ అసోషియేషన్, జై శ్రీరామ్ యూత్, పొలాల బస్తీలోని శివాజీ యూత్, జైమాత యూత్ అసోషియేషన్ల నుంచి సుమారు 500మంది యువకులు ఎమ్మెల్యే నివాసం వద్ద బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్న కార్యకర్తలను, యువకులను కంటికిరెప్పలా కాపాడుకుంటానని, భవిష్యత్‌లో వారి అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ ఉత్సాహం చేస్తుంటే రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీలో హ్యాట్రిక్ ఖాయమనిపిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ రాఘవేంద్రరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

## సుధీర్‌రెడ్డి వైపే ఎరుకల సంఘం

సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం

ఎల్బీనగర్, అక్టోబర్ 20: బీఆర్ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఎరుకల సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. లింగోజిగూడ డివిజన్ అత్తాపనగర్‌లో ఎరుకల సంఘం నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎరుకల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎల్బీనగర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు నచ్చి తామంతా బీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్, రాకేశ్ టాకూర్, లక్ష్మీప్రసన్న, భాస్కర్ గంగపుత్ర, అశీష్, శ్రీనివాస్, కృష్ణతో పాటుగా పార్టీలో చేరిన నాయకులు సాయిబాబ, సంజీవ, శ్రీనివాస్, కల్యాణ్, వెంకటయ్య, అంజలి, జ్యోతితో పాటుగా దాదాపు 100మంది ఉన్నారు.



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం పలుకుతున్న కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

## ప్రతి పక్షాలను నమ్మని ప్రజలు

మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు కౌన్సిలర్ తుడుం గణేశ్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్ల ముందే సంక్షేమం, అభివృద్ధి కన్పిస్తుంటే ప్రజలు ప్రతిపక్షాలను ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ నాయకులు నాగరాజు, భాస్కర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి, నాయకులు సత్యనారాయణ రెడ్డి, ఇంద్రారెడ్డి మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్, నరేశ్, కుమార్, వినయ్, పవన్, సాయి, భుజంగరావు, అశోక్, సాయిగౌడ్, ప్రశాంత్, అరవింద్, మారుతీ, బీఆర్ఎస్ ఆటో యూనియన్ నాయకులు శ్యాం, కాళీ, శివాజీ, బాలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ, టీడీపీ పార్టీల నేతలు

## అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీజేపీ, టీడీపీ నేతలు బీఆర్ఎస్‌లో చేరిక

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్ర అద్భుత ప్రగతిని సాధించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో కేపీహెచ్‌బీ కాలనీ బీజేపీ, టీడీపీ పార్టీలకు చెందిన బోగాది శ్రీనివాస్‌రావు, గంధం బాలకృష్ణ, గంధం పృథ్వీ, రాకేశ్‌రెడ్డి, ప్రభాకర్ చౌదరి, కొమ్మనబోయిన నాగసురేశ్, ఆంజనేయ చౌదరితో పాటు మరో 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి తలారి రాము బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ముందు చూపుతో హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి సాధించిందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేశామని ఇప్పటికే 90శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించేందుకు పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలంతా నమ్ముతున్నారని అందుకే వివిధ పార్టీల నేతలు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పండాల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, ఇన్‌చార్జి అడుసుమల్లి వెంకటేశ్వర్‌రావు, రాజేశ్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.